


# కాంచన మృగం

**రాత్రి పదకొండున్నర అవుతోంది. ఆ ఆడిటోరియం నిండా జనం కిటకిట లాడు తున్నారు. రాష్ట్ర స్థాయి నాటక పోటీలు అక్కడ నాలుగు రోజుల నుండి నిర్వహింప బడుతున్నాయి. ఆ వూళ్ళోని ప్రఖ్యాత నాటక సంస్థ కాళిదాస కళామందిరం' వారు పై పోటీలను నిర్వహిస్తున్నారు.**

ఆంధ్రదేశంలో నాటకరంగం యింకా పూర్తిగా చావలేదని పై నాటకాల్ని చూశాక నాకొక గట్టి విశ్వాసం ఏర్పడింది. నాటకాల్లో వేషాలు వేసిన అనుభవాలు లేకపోయినా చిన్నప్పట్నుంచి నాకు నాటకాలంటే చాలా యిష్టం. అందుకే నేను నాలుగు రోజుల్నుంచి హాజరవుతూనే వున్నాను.

అప్పటి వరకు రంగస్థలం మీద రసవత్తరంగా ప్రదర్శింపబడిన నాటకం అయిపోయింది. ఆడిటోరియం ప్రేక్షకుల హర్షధ్వానాలతో మారుమ్రోగిపోయింది. ఆ నాటకం పేరు 'ముసుగు మనుషులు' దాన్ని ప్రదర్శించిన తీరు నాకు నచ్చింది. కానీ ఆ నాటక యితివృత్తం మాత్రం నాకు నచ్చలేదు.

యివాళ మానవ జీవితానికి ఆత్మవంచనే కేంద్రబిందువై పోయిందని, ఆర్థిక సంబంధాలు తప్ప మనుషుల మధ్య అభిమానాలూ స్నేహాల వంటివేవీ లేవని, సంఘంలో తమ స్టేటస్‌ని పెంచుకోవడానికి అభ్యుదయాలూ ఆదర్శాలు కొంత మందికి పావులుగా ఉపయోగపడుతున్నాయని ఆ నాటక యితివృత్తం.

"ఒక ముఖ్యగమనిక..."

తలెత్తి రంగస్థలం వేపు చూశాను. ఒక యువకుడు ఏదో అనౌన్స్‌మెంట్ యివ్వడానికి మైక్ ముందు నిలబడి గొంతు సవరించుకుని ఆడియన్స్ వేపు చూశాడు.

"ఎలక్ట్రిక్ సిటీ రెవెన్యూ ఆఫీస్‌లో వర్క్ చేస్తున్న సారంగపాణిగారు ఆడియన్స్‌లో ఎక్కడున్నా వెంటనే వేదిక మీదికి రావలసిందిగా కోరుకుంటున్నాం."

నేను ఆశ్చర్యపోయాను. వాళ్లెందుకు నన్ను వేదిక మీదికి పిలుస్తున్నారో నాకర్థం కావడం లేదు. మెల్లగా ఆడియన్స్‌లోంచి పైకి లేచాను.

"మీ కోసం ఆడిటోరియంలో సుమారు పది నిముషాలు వెదికాను సార్. మీరు కన్పించలేదు. అందుకే మైక్‌లో అనౌన్స్‌మెంట్ యిప్పించవలసి వచ్చింది" అన్నాడు మా పక్క వాటాలో కాపురముంటున్న నారాయణ. అతని ముఖంలో ఆందోళన నాకు కొట్టవచ్చినట్టు అగుపిస్తూ వుంది.

"సార్! మీరు అర్జంటుగా యింటికి బయల్దేరాలి. మీ అమ్మాయికి చాలా సీరియస్‌గా వుంది. ఉన్నట్టుండి తీవ్రంగా వాంతులూ, విరేచనాలు ప్రారంభమయ్యాయి. అమ్మాయి తేలకళ్ళు వేస్తోంది. అమ్మాయిని ఒళ్లో పెట్టుకుని అమరావతిగారు వలవలా ఏడుస్తున్నారు. రండి యింటికి వెళ్దాం."

నారాయణ చెప్పింది వినడం తోటే నాకు నవనాడులూ కృంగిపోయాయి. నోట మాట రాలేదు. పరుగు లాంటి నడకతో నారాయణతో పాటు యింటి వేపు బయల్దేరాను. మా అమ్మాయి సుధకి రెండ్రోజుల నుంచి ఆరోగ్యం బాగలేదు. డాక్టర్‌కి చూపెడితే ఏవో మందులు రాసిచ్చారు.

ఈ రెండ్రోజుల్నుంచి ఆ మందుల్ని వాడుతూనే వున్నాం. పిల్లకి జ్వరం తగ్గింది. కుదుటపడిపోతూ వుందనుకున్నాను. మళ్ళీ యింతలోనే యిలా అయింది. ఏ తండ్రికైనా మనశ్శాంతి లేకపోవడానికి ఏమీ జరిగిపోనవసరం లేదు. తన పిల్లలకి ఒకే ఒక్క పూట ఆరోగ్యం బాగుండకపోతే చాలు.

"ఏమండీ! నాకేదో భయంగా వుందండీ!" అంటూ నన్ను చూడగానే బావురమంది అమరావతి. తన భయమేమిటో నాకు తెలుసు. ఆవగింజంత కష్టం వచ్చినా భరించే శక్తి అమరావతికి లేదు. ఆవిడది సున్నితమయిన మనస్సు.

"అమరా! అమ్మాయిని తీసుకుని పైకి లే. డాక్టర్ దగ్గరికెళ్దాం" అన్నాను నేను.

ఎవరి అభిప్రాయాన్ని తెలుసుకోకనే నారాయణ యింతలో ఓ రిక్షావాలాని తీసుకొచ్చాడు. యిలాంటి పరిస్థితుల్లో హృదయమున్న మనిషి ఎవరి అభిప్రాయం కోసమూ వేచి చూడడు. అమరావతి చేతుల్లోంచి సుధను అందుకుని భుజంపై పండబెట్టుకుని వీధిలోకి నడిచాడు నారాయణ.

కొన్ని పాత గుడ్డల్ని సంచిలో పెట్టుకుని బయల్దేరింది అమరావతి. యిద్దరం రిక్షా ఎక్కి కూర్చున్నాం. సుధని నా చేతికి అందించాడు నారాయణ. పరిస్థితిని గ్రహించి ముందుకు కదిలాడు రిక్షావాలా.

వీధిలో కరెంటు దీపాలు వెలగడం లేదు. ఆ దీపాల కోసం ఖర్చు పెట్టబడినట్టు చూపించిన డబ్బు మున్సిపాలిటీ అధికారుల యినప బీరువాల్లో వెలిగిపోతూ వుంటుంది. చీకట్లో రిక్షా ముందుకు దూసుకుపోతూ వుంటుంది. వద్దంటున్నా వినకుండా ఆ రిక్షా వెంబడి పరిగెడుతూ వస్తున్నాడు నారాయణ.

"డాక్టర్! డాక్టర్!" అంటూ ఆ యింటి తలుపుమీద దబదబా బాదాను. రెండు నిముషాల తర్వాత ఆ తలుపు తెరుచుకుంది. కళ్ళు నులుముకుంటూ డాక్టర్ వెలుపలికి వచ్చాడు. మా అమ్మాయి పరిస్థితి గురించి ఆయన్తో చెప్పాను. నా వేపు చాలా విసుగ్గా చూశాడు డాక్టర్.

ఒక పేషంట్ ప్రాణం కంటే తన నిద్రే అమూల్యమైందని భావించే వ్యక్తులను డాక్టర్లుగా తీర్చిదిద్దిన కాలేజీలతో పాటు వైద్య వృత్తి కూడా సిగ్గుతో తలొంచుకోవాలి. డాక్టర్ని బలవంతంగా

వీరపల్లె వీణావాణి

క్లినిక్ దగ్గరికి తీసుకొచ్చాను

డాక్టర్ కళ్లలో రోగికి తన ప్రాణం అగుపిస్తుంది రోగి కళ్లలో డాక్టర్‌కి రాబోయే ఫీజు డబ్బు అగుపిస్తుంది రోగి ప్రాణాపాయ స్థితిలో వున్నా కొందరు డాక్టర్లు చలించరు నిమ్మకు నీరెత్తినట్టుంటారు మా అమ్మాయిని డాక్టర్ నిరాసక్తతో పరిశీలిస్తూవుంటే నా కడుపు మండిపోతూ వుంది

బెడ్‌మీద పడుకోబెట్టి మా అమ్మాయికో సెలైన్ బాటిల్ ఎక్కించా డాయన ఆ తర్వాత ఏవేవో పరీక్షలు చేశాడు యిదిగో యిది ఫలానా డిసీజ్ ఫలానా కారణాలవల్ల యిది వచ్చింది అని ఆ డాక్టర్ ఒక్క ముక్క కూడా చెప్పలేదు ఆయన చెప్పింది వేరు అది వినగానే నా గుండెల్లో రాయి పడింది

"అమ్మాయికేం ప్రమాదం లేదు అయితే ఈ అమ్మాయిని మీరు వెంటనే మద్రాసు తీసుకువెళ్తే మంచిది యింకో రెండు గంటల్లో మద్రాసు వెళ్లే ఎక్స్‌ప్రెస్ వుంది అందులో వెళ్తే మీరు ఉదయంకల్లా మద్రాసు చేరిపోవచ్చు "

డాక్టర్ చెబుతున్నాడు మద్రాస్‌లో మేం ఏ హాస్పిటల్‌కి వెళ్లాలో, సిటీలో అది ఏ ప్రాంతంలో వుందో, సెంట్రల్ స్టేషన్ దగ్గర్నుంచి ఏ యే నంబర్ సిటీ బస్‌లు వెళ్తాయో ఆ వివరాలన్నీ ఓ కాగితం ముక్కలో రాసిచ్చాడు డాక్టర్

మద్రాసు వెళ్లాలంటే కనీసం వెయ్యి రూపాయలైనా జేబులో వుండాలి ప్రస్తుతం మా యింట్లో ఒక పాతిక రూపాయలకంటే ఎక్కువ వుండదు

ఊరు కాని వూరు నా అనే వాళ్లెవరూ లేని వూరు యిప్పుడేమిటి చెయ్యడం? యింత రాత్రి పూట అంత డబ్బు అప్పుగా నా కెవరిస్తారు? అమరావతి, నారాయణని అక్కడే వుంచి నేను టవున్లోకి నడిచాను ఒక్క చిదంబరంగారు తప్ప ఈ వూళ్లో నాకు బాగా సన్నిహితులైన వారెవరూ లేరు

చిదంబరం సహృదయుడు సహాయం చేసే స్వభావం గలవాడు మాంచి ఆదర్శాలు అభ్యుదయభావాలూ గల మనిషి అతన్లోని ఆ మానవత్వమే నన్ను ఆకర్షించింది అతనికి సన్నిహితున్ని చేసింది చిదంబరం వంటి మిత్రుడు నాకు లభించినందుకు నేనెంతో గర్వపడుతున్నాను


చిదంబరం యింటి ముందు నిలబడి కాలింగ్‌బెల్ నొక్కాను తలుపు తీసుకుని బయట కొచ్చిన చిదంబరం అంత రాత్రి పూట నన్ను చూసి ఆశ్చర్యపోయాడు

"ఏమిటి సారంగపాణిగారూ! యింత రాత్రి మీరలా మా యింటికి "

"ఈ స్థితిలో మీరు తప్ప యింత వూళ్లో నా కింకొకరు అగుపించడం లేదు చిదంబరంగారూ! మా అమ్మాయి కండీషనేం బాగ లేదు వెంటనే మద్రాసు వెళ్లాలి" ఆ మాట అంటుంటే నా కళ్లలోంచి కన్నీళ్లు జలజలా రాలాయి

అది చూసి చిదంబరం కలవరపడ్డాడు మా అమ్మాయి పరిస్థితి గురించి వివరించి అర్జంటుగా నాకొక వెయ్యి రూపాయలు అప్పుగా యిమ్మని అడిగాను

"ఒక్క నిమిముషం వుండండి" చిదంబరం యింట్లోకి గబగబా వెళ్లిపోయాడు చిదంబరం నాకు మాత్రం సాయం చెయ్యడానికి వెనుకాడడని నాకు తెలుసు



చొక్కా తగిలించుకుని ఐదు నిముషాల తర్వాత యింట్లోంచి వచ్చాడు చిదంబరం 'రండి వెళ్దాం' అంటూ అతడు నడక సాగించాడు నేను చిదంబరం వెంట నడవ సాగాను ఆ వీధిలోని కరెంట్ దీపం వెలుతుర్లో చిదంబరం కుడి చేతిలో ఏదో తళుక్‌మంది పరిశీలనగా అటే చూశాను

"చిదంబరంగారూ! మీ చేతిలో అది"

"బంగారు గాజు"

"అది యిప్పుడు"

"కుదవబెడితే తప్ప మన కిప్పుడు డబ్బులు రావు" అంటూ నవ్వేశాడు చిదంబరం

"వద్దండి. నా కోసం మీ ఆవిడ గాజును"

"చూడండి సారంగపాణిగారూ! ఈ భూగోళంమీద ఎందుకూ పనికిరాని లోహం ఏమిటో తెలుసా? బంగారు దాని ఉపయోగం ఒక్కటే అది మనకు డబ్బు అవసరమైనప్పుడు కుదవ పెట్టుకోవడానికి పనికిరావడం ఒక మిత్రుడి యిబ్బంది కంటే ఈ బంగారు గాజు నాకు ముఖ్యంకాదు మా యింటి ముందుకు వచ్చి కన్నీళ్లు పెట్టుకున్నారు మీరు పట్టించుకోకపోవడానికి నేను మృగాన్నికాదు సమయానికి డబ్బు లేదు కనుక దీన్ని తాకట్టు పెట్టక తప్పదు ఒక మనిషి ప్రాణం కంటే విలువైంది ప్రపంచంలో యింకొకటి వుందని భావించే ఆటవిక అజ్ఞానంలో నేను లేను "

చిదంబరం మాటలకు నా హృదయం పులకించిపోయింది మానవత్వం మరణించిందని భ్రమించే వాళ్ళెవరైనా చిదంబరాన్ని ఓసారి చూస్తే బావుంటుంది

"అది సరే చిదంబరంగారూ! యింత రాత్రిపూట తాకట్టు పెట్టుకునే షాపులుంటాయా?"

"షాపులుండవ్ కానీ మనుషులు మాత్రం వుంటారు వేకువ జామున వెళ్ళి అడిగినా సొమ్మును తాకట్టు పెట్టుకుని అప్పిచ్చే వాళ్ళున్నారు" అన్నాడు చిదంబరం

"ఈ వూళ్లో అలాంటి మనిషి "

"ఉన్నాడు ఆ మహానుభావుడి పేరుగానీ చెబితే

మీ గుండె బహుశా ఆగిపోతుందేమో"

"ఎందుకని?"

"ఆయన మీకూ పరిచయస్థుడే పైగా ఆయన పట్ల మీకు కొంత గౌరవం కూడా వుంది"

"ఎవరాయన?" అడిగాను

"బసవరాజుగారు"

నేను అవాక్కయిపోయాను బసవరాజుగారి పట్ల నాకున్న గౌరవం అంతులేనిది

"బసవరాజు గారి వ్యక్తిగత జీవితం గూర్చి నాకు బాగా తెలుసు నాకు తెలుసుననే సత్యం ఆయనకీ తెలుసు కనుకే ఆయన నా దగ్గరెప్పుడూ వేషాలెయ్యడు పైగా తన గురించి ఎక్కడా చెప్పవద్దని ప్రాధేయపడుతుంటాడు ఆయన అసలు రంగును నేనెక్కడా బయట పెట్టలేదు చివరికి మీ దగ్గర కూడా"

నేను వింటున్నాను

"యిప్పుడు అవసరం వచ్చింది కాబట్టి మీతో చెప్పాను నేను మీతో చెప్పినట్టు ఎవరితోనూ ఎటువంటి పరిస్థితిలోనూ అనకండి ఈ గాజును ఆయన దగ్గర తాకట్టు పెట్టి డబ్బు తీసుకొస్తాను మీరు యిబ్బందుల్లో పడి డబ్బు కోసం వచ్చారని ఆ ప్రసక్తి ఆయన దగ్గర తీసుకురాను నాకే డబ్బు అవసరమై వచ్చానని బసవరాజుతో అబద్ధం చెబుతాను" అన్నాడు చిదంబరం

"అలాగే చిదంబరంగారూ! బసవరాజు గారి గురించి నేనెప్పుడూ ఎవరి దగ్గరా ప్రస్తావించను" అంటూ నవ్వుతూ చిదంబరం గారి వేపు చూసి హామీ యిచ్చాను

"సారంగపాణిగారూ! మీరిక్కడే ఆగండి నేను బసవరాజు గారింటికి వెళ్ళి యిప్పుడే వస్తాను" అంటూ చిదంబరం వెళ్ళిపోయాడు నేనక్కడే నిలబడిపోయాను

బసవరాజుగారికి ఆ వూళ్ళో గొప్ప పేరు ప్రతిష్ఠలున్నాయి ఉదార స్వభావం గలవాడిగా, సంఘ సేవకుడిగా ఆయనకు మంచి గుర్తింపు వుంది బసవరాజుగారి మాటల్లో ఎప్పుడూ పరోపకారం ప్రకటింపబడుతూ వుంటుంది


ఈ నిముషం వరకు అదంతా నిజమేనని గుడ్డిగా నమ్మిన నాకు బసవరాజగారి మీద ఎంతో గౌరవం అభిమానాలుండేవి చిదంబరం చెప్పింది వినడంతోటే ఆ గౌరవాభిమానాలు యిసుకలో పడ్డ నీటి బిందువుల్లా యింకిపోయాయి

బసవరాజుగారితో నాకు స్వల్పపాటి పరిచయం కూడా వుంది ఎప్పుడైనా రోడ్డు మీద అగుపిస్తే ఆయన నన్ను పలకరిస్తూ వుంటాడు పూర్తిగా వర్తకపు దృష్టితో జీవించే ఈ మనిషి ఒక సంఘ సేవకుడా? యితడొక పెద్దమనిషా?

మానవ జీవితానికి ఆత్మవంచనేనా కేంద్ర బిందువు? మనుషులకు ఈ ద్వంద్వ ప్రమాణాలెందుకు? యిలాంటి వాళ్ల జీవనానికి హిపోక్రసీయేనా ప్రాతిపదిక?

యిలాంటి వాళ్ళు తమ బ్రతుకేదో తాము బ్రతక్కుండా యిలాంటి పగటి వేషాలెందుకు? కసాయివాడు బుద్ధభగవానుడి భూతదయను భుజాల మీద వేసుకొని తిరిగినట్టు వీళ్ళంతా ఎందుకిలా అభినయిస్తారు?

బసవరాజుగారి యిల్లు ఆ వీధి చివర వుంది చిదంబరం ఆ యింటి ముందు నిలబడి తలుపు తట్టడం, బసవరాజుగారు తలుపు తీయడం చిదంబరం ఆయనతో ఏదో చెప్పడం, వాళ్ళిద్దరూ యింట్లోకి వెళ్ళడం యిదంతా ఆ వీధిలో నేను చాటుగా నిలబడి జాగ్రత్తగా గమనిస్తూనే వున్నాను




తర్వాత చిదంబరం నా దగ్గరికొచ్చాడు గాజు తాకట్టు పెట్టి తెచ్చిన డబ్బు నా చేతిలో పెట్టాడు మా అమ్మాయిని ఆ రాత్రే మద్రాసు తీసుకెళ్లాం అదృష్టవశాత్తు ఎక్కువ డబ్బు ఖర్చు కాకుండానే మా అమ్మాయి ఆరోగ్యం రెండ్రోజుల్లో కుదుటపడింది మేం మద్రాసు నుండి తిరిగి వచ్చేశాం

వారం రోజులు గడిచిపోయాయి ఓ రోజు నేను బజార్లో వెళుతూ వుంటే ఓ టీ కొట్టు ముందు తన స్నేహితులతో పాటు నిలబడి టీ తాగుతూ అగుపించారు బసవరాజుగారు ఈ వ్యవస్థలో దిగజారిపోతున్న నైతిక విలువల గురించి మిత్రులతో ఆయన తెగ వాగేస్తున్నాడు

నెలకి నూటికి నాలుగు రూపాయల రహస్య వడ్డీ వ్యాపారం చేసే ఈ మనిషి నైతిక విలువలు గురించి ధర్మం గురించి మాట్లాడటం చాలా విచిత్రంగా వుంది బహుశా ఏకపత్నీ వ్రతం గురించి ఈ రోజుల్లో పదిమంది ఆడవాళ్ళతో తిరిగిన వాడికంటే ఎవరూ గొప్పగా మాట్లాడలేరేమో

బసవరాజుగారి ముఖం కూడా నాకు చాలా వికృతంగా అగుపించింది అతని మీద ఏవగింపు పుట్టింది తీవ్రంగా అసహ్యించుకొనే వాళ్ళ ఉనికిని నేను భరించలేను మనసులో ఒక భావాన్ని పెట్టుకొని పైకి మరో విధంగా మాట్లాడుతూ అభినయించడం నాకు బొత్తిగా అలవాటులేదు

"ఏవండోయ్ సారంగపాణిగారూ! అలా చూసీ చూడనట్టు వెళ్ళిపోతున్నారేమిటి?"

'తమరి ముఖం చూడలేక' అందామని మళ్ళీ ఎలాగో నిగ్రహించుకున్నాను


"మీరు అగుపించి చాలా రోజులైంది మీతో మాట్లాడాలి యిలా రండి" నవ్వాడు బసవరాజు అయిష్టంగానే ఆయన దగ్గరికెళ్ళి నిలబడ్డాను ఆయన నాకో టీ ఆర్డరివ్వబోయాడు యిప్పుడే తాగానంటూ నేను వారించాను

"ఆదివారంనాటికి మన వూళ్ళో అన్నదానం జరిపించాలని అనుకుంటున్నాం సారంగపాణిగారూ! మీవంటి సహృదయులు కూడా యిందుకు సహకరిస్తే బావుంటుంది" అంటూ తన ధోరణిలో మాట్లాడసాగాడు బసవరాజు ఆయన మిత్రులంతా వెళ్ళిపోయారు నేనొక్కడినే మిగిలాను.

"మానవజన్మ ఎత్తిన తర్వాత మనిషికి కాస్త జాలి, దయ వుండాలని అంటాను "

నేనిక భరించలేకపోయాను నా గుండె కుత కుత ఉడికిపోయింది బసవరాజు యిక నోరెత్తకుండా వాతలు పెట్టాలనిపించింది వెంటనే జేబులోంచి

# కిమీ కాట్కార్ వాహోయ్ !



మోకాలి మీది గౌనుపై తొడల దాకా లాక్కొని నోరు కప్పలా తెరిచిన ప్రతి సినిమా అమ్మాయి కూడా మార్లిన్ మన్రో అనుకుంటున్న రోజుల్లో, కిమీ కాట్కార్ లాంటి "టార్జాన్ ఫేమ్" హిందీ ఫిలిమ్ స్టార్ తాను మార్లిన్‌మన్రోని చంపి పుట్టాను అనుకోడంలో ఆశ్చర్యం ఏముంది? కొంతమంది ఫిలిం జర్నలిస్టులు యీామె కటువంటి సర్టిఫికెట్ యిచ్చేసినా వాళ్ల తప్పు లేదు. ఈ అమ్మాయి సౌష్టవ ప్రమాణాలు గొప్పవి- ముఖ్యంగా యీామె "రంభ" (చూడుడు : అర్థము కొరకు శబ్ద రత్నాకరము)

అంతేనా? కిమీ శ్రీదేవి తరువాత నెంబరు 1. సింహాసనం తనదే అనుకుంటున్నది అని బొంబాయి "గాసిప్"-

"హమ్" (యింగ్లీషులో చదివి మీరు "హమ్" అనుకుంటే అది ఆ అమ్మాయి తప్పు కాదు) అనే చిత్రంలో లంబూ మహారాజ్‌తో యీ లేడీ టార్జాన్ హీరోయిన్‌గా వేస్తోంది. దాంతో తారాపథంలో ఓ మెలు లేదా కిలోమీటరున్నర పైకి ఎగబ్రాకానని కూడా యీ తారామణి నమ్ముతోంది

స్కాండల్‌కి భయపడదు. గలగలా నవ్వుతూ అందరితో అంటే మీతో నాతో కాదు తనకు ఫీల్డులో అవసరమైన అందరితో మాట్లాడుతుంది. దుస్తుల విషయంలో- చూశాంగా యీామె టార్జాన్ చిత్రం- పెద్ద పేచీలు పెట్టదు. మార్లిన్‌మన్రోలాగా అవ్వాలి అంటే దుస్తుల విషయం పట్టించుకో కూడదుగా!

నన్నెవరైనా సరే పుస్తకం లాగా చదువుకోవచ్చును. రహస్యాలంటే కిట్టదు అంటుంది కిమీ- చదవటం రావాలి అంతే!

కాని "ఫీల్డ్" మీద ఆమెకో "కంప్లయింట్" వుంది- అదేమిటంటే- బోలెడుమంది హీరోయిన్‌లు వున్నారు- హీరోలు కూడా వుంటారుగా హీరో గదిలోకి ఏదో పలకరింపు కోసం అని చాలా మంది హీరోయిన్‌లు వెల్తొంటారు!

లోపలికి వెళ్లిన హీరోయిన్‌లు హీరోని కాకా పడుతూ (ఎట్లా?) వుండిపోతారట గంట్ల తరబడి. ఇది కిమి కాట్కార్ మాట- కాని తాను- హీరోల మీద సెట్లమీద వున్నప్పుడు, లేదా అలా మేకప్ గదిలోకి వెళ్తున్నప్పుడు చిన్న చిర్నవ్వు, ఓ కంటి విరుపు లాంటి చేష్టలతో సమ్మోహనాస్త్రం సంధిస్తుంది. కాని "చూశారా! యీ పాడు లోకం- తనకీ హీరోలకి రంకు కడుతుంది"-

"మేరా లహూ" అనే చిత్రం "టార్జాన్" పిక్చర్ రెండూ కూడా నిర్మాతలకి బాగా నోరూరించాయి. అందుకే వాళ్లు కిమీ కాట్కార్ యింటి దగ్గరికి...... లాగా వచ్చి వ్రాలారుట- కాని అమితాబ్‌తో హీరోయిన్ అనే సరికి యిప్పుడు నెంబరు 1 స్థాయి తనకి వస్తోంది అని "కిమీ" అనుకుంటున్నది. అయితే నెంబరు 1 హీరోతో నటించిన హీరోయిన్ నెంబరు 1 అవుతుందా? అంటారా మీరు? నాకు 'తెల్దు'

***

అసలూ వడ్డీ మొత్తం కలిపి వేయీ నలభై రూపాయలు తీసి 'లెక్క పెట్టుకోండి' అన్నాను "ఈ డబ్బేమిటి?" అన్నాడు బసవరాజు ఆశ్చర్యంగా

"వారం రోజుల క్రితం చిదంబరంగారు ఓ రాత్రి పన్నెండున్నరకు మీ దగ్గరికొచ్చి ఓ గాజు తాకట్టు పెట్టి మీ దగ్గర్నుంచి వెయ్యి రూపాయలు అప్పు "

"ఆగండి సారంగపాణిగారూ! చిదంబరమేమిటి నా దగ్గర గాజును తాకట్టు "

"బుకాయించకండి బసవరాజుగారూ! నా కళ్ళతో నేను స్వయంగా చూశాను మీ అసలు రంగు బయటపడిపోయింది నా దగ్గర వేషాలు వెయ్యకండి"

బసవరాజు తల దించేసుకుని ఆలోచన్లలో పడిపోయినట్టు ఓ ఫోజు పెట్టాడు నాటకం భట్టబయలైపోయినందుకు ఆయన మనస్సు సిగ్గుతో కుంచించుకు పోయి వుండాలి

"సారంగపాణిగారూ! యిది డబ్బు వ్యవహారం కనుక పద్ధతిగా వుంటే బాగుంటుంది నేను వేయి రూపాయలు చిదంబరం చేతికిచ్చాను మీకు డైరెక్ట్‌గా యివ్వలేదు యిప్పుడు మీరు కూడా చిదంబరం చేతికే యివ్వండి నేను ఆయన దగ్గర్నుంచే పుచ్చుకుంటాను పదండి చిదంబరం యింటికి '

యిద్దరం చిదంబరం యింటికి నడిచాం మమ్మల్ని చూసి చిదంబరం ఆశ్చర్యపోయాడు

"ఏమిటిలా వచ్చారు?" అడిగాడాయన

"లాభంలేదు చిదంబరంగారూ! నాటకం బట్టబయలయ్యే సమయం వచ్చేసింది" బసవరాజు అలా అంటూ వుంటే చిదంబరం కొంత యిబ్బందికరంగా ముఖం పెట్టాడు

"చిదంబరం! నీకున్న నీచత్వాన్ని నా మీద రుద్దావు ఆ రోజు అంత రాత్రి వచ్చి అదేదో యిబ్బంది వచ్చి పడిందంటే వెంటనే నీకు వెయ్యి రూపాయలు సహాయం చేశాను నా దగ్గర నువ్వు గాజు తాకట్టు పెట్టావా? నీ వ్యాపార స్వభావాన్ని నాకు అంటగట్టడానికి నీకు సిగ్గు లేదూ? ఆఖరికి నా దగ్గర డబ్బు తీసుకుని దాంతో వడ్డీ వ్యాపారం చేస్తావా నువ్ ఛీ ఛీ"

బసవరాజుగారు అలా తిడుతూంటే చిదంబరం ముఖం కందగడ్డలా అయిపోయింది వాస్తవాన్ని చూసి నేను శిలలా బిగుసుకుపోయాను వారం క్రితం చూసిన 'ముసుగు మనుషులు' అనే నాటకం నా కళ్ళలో మెదిలింది

చిదంబరం ఆదర్శాల, అభ్యుదయాల ముసుగు తొలగిపోయింది అంతా మోసం యిది కాంచన మృగ వేషం చిదంబరంలాంటివాడు మిత్రుడైనందుకు సిగ్గుపడుతున్నాను మానవత బతికుందని భ్రమించే వాళ్ళకి ఓసారి చిదంబరాన్ని చూపెడితే బాగుండునన్పించింది నాకు

○